ప్రశ్న: బైబిలులో చెప్పబడిన రీతిగా తిరిగి జన్మించుట అనే భావన(నిత్యజీవము పొందుట) వేదాలలో (హిందూత్వములో) ఉన్నదా?

జవాబు: హిందూత్వము మరియు క్రీస్తు చెప్పిన మాటలలో ఒకే పదములు కొంత కలిసినను, తారతమ్యములు కలిగియున్నవా అన్నదానికి మీ ప్రశ్న ఒక ఉదాహరణ. హిందువులు మరియు క్రైస్తవులుకూడా తిరిగి జన్మించామని చెప్పుదురు. కాని తిరిగి జన్మించుట అనే దాని అర్థము మరియు ఎంతవరకు అది జరుగుతుందో అనే విషయాలలో వ్యత్యాసమును కలిగియున్నవి.

హిందూత్వములో, ముఖ్యముగా ఉపనిషత్తులలో అభివృద్ధిచెందినట్లు, తిరిగి జన్మించుట అనేది అవసరము మరియు మానవులందరికి జరుగుతుంది. ఒక వ్యక్తి ఎట్లా తిరిగి జన్మిస్తాడనేది అతని కర్మనుబట్టి జన్మ చక్రములో ఉన్నత స్థితికిగాని తక్కువ స్థితికిగాని వెళ్ళుట అనేది నిర్ణయించబడుతుంది. ప్రశ్న ఉపనిషత్:" మరణ సమయములో ఐదవ శక్తియైన వెన్నెముక ద్వారమైన ఉదానగుండా పైకి వెళ్ళే సూక్ష్మ మైన త్రోవ, నిస్వార్థపరులను పొడవైన మార్పు అనే నిచ్చెన పైకి తీసికొని వెళ్తుంది, స్వార్థపరులను నిచ్చెన క్రిందికి తీసికొని వెళ్తుంది. కాని నిస్వార్థపరులు మరియు స్వార్థపరులు భూమి మీదికి తిరిగి వస్తారు. " వాస్తవానికి, హిందూత్వములో మానవులు నిజానికి తిరిగి జన్మించరుగాని తిరిగి, తిరిగి, తిరిగి జన్మిస్తారు. ఐతరేయ ఉపనిషత్ రెండవసారి తిరిగి జన్మించుటే కాదు గాని మూడవసారి కూడ తిరిగి జన్మించుటను చెప్తుంది: " అదియొక స్త్రీలో శిశువు అవుతుంది. ఇది మొదటి పుట్టుక... ఆ శిసువు అతని ఆత్మన్, అతని వ్యక్తిత్వము, అది రెండవ జన్మగా ఆ వలయాన్ని తెంచకుండా కొనసాగించుచూ వారి పవిత్ర విధులన్నిటిని నిర్వహిస్తాడు. అతడు ముసలివాడైన తర్వాత తిరిగి జన్మించుటకు అతని దేహాన్ని విడిచిపెడ్తాడు. ఇది మూడవ పుట్టుక. (రెండవ భాగము,1-4) ఒక గురువు శ్రీ చిన్మయి, ప్రతివాడు సంసార పునర్జన్మ చక్రమునుండి మోక్షకు తప్పించుకొనక మునుపు 8.4 మిలియన్ జాతుల ద్వారా వెళ్తాడని లెక్కకట్టాడు. హిందూత్వములో, తిరిగి జన్మించుట అనేది కర్మయొక్క డిమాండు ద్వారా పునర్జన్మ అనే అవసరమైన మరియు కొనసాగుచున్న విధానమును చూపుతుంది. అది ఎన్నుకొనదగిన లేక నమ్మకముయొక్క ఎన్నుకొను అధికారానికి సంబంధించిన విషయము కాదు. అది నీవు తిరిగి మరల

జన్మించినపుడు ఏ విధమైన జీవితమును కలిగియుంటావో అనే ప్రశ్న;
క్రైస్తవులకు, " తిరిగి జన్మించుట " అనేదానికి అర్థము యేసుకు మరియు నికోదేము అనే పండితుడైన యూదునితో జరిగిన చర్చనుండి వచ్చినది. ఇది బైబిలులో యోహాను పుస్తకము మూడవ అధ్యాయములో వ్రాయబడినది. యేసు " ఒకడు క్రొత్తగా జన్మించితేనే కాని అతడు దేవుని రాజ్యమును చూడలేడు" అని చెప్పినప్పుడు నికొదేము ఆందోళన చెందును. నికొదేము, " ముసలివాడైన మనుష్యుడేలాగు జన్మింపగలడు?" అని అడుగుట ద్వారా యేసు చెప్పినదానికి అర్థమేమిటని అడుగుతాడు. యేసు మూడు వాక్యముల ద్వారా దీనిని వివరిస్తాడు (యోహాను 3:3-9) . మొదటిది, " ఒకడు నీటిమూలముగాను ఆత్మమూలముగాను జన్మించితేనేగాని దేవుని రాజ్యములో ప్రవేశింపలేడు " . దీని ద్వారా, ఒకడు తన తల్లి గర్భములోని నీటివలన మాత్రమే జన్మించుట కాదు, దేవుని ఆత్మవలన జీవముపొంది జన్మించవలసిన అవసరమున్నదని యేసు చెప్పుచున్నాడు. రెండవ వాక్యము, " శరీర మూలముగా జన్మించినది శరీరమును ఆత్మ మూలముగా జన్మించినది ఆత్మయునైయున్నది". ఇదే విషయమును గూర్చిన ఇంకా ఎక్కువైన వివరణ: నీవు భౌతికంగా, శారీరకంగా జీవించవచ్చునుకాని మానవులు నిత్యజీవమును పొందులాగున తప్పక జన్మించవలసిన ఆత్మీయ లోకము (రాజ్యము) ఒకటి ఉన్నది. మూడవ వాక్యము, " గాలి తన కిష్టమైన చోటను విసరును; నీవు దాని శబ్దమును విందువేగాని అది యెక్కడనుండి వచ్చునో యెక్కడికి పోవునో నీకు తెలియదు. ఆత్మ మూలముగా జన్మించిన ప్రతివాడును ఆలాగే యున్నాడనెను. " యేసు చెప్పే రెండవ జన్మ దేవుని ఆత్మచేత ఇవ్వబడినది. ఒక వ్యక్తికి ఏదో జరిగిందని నీవు చెప్పగలవు కాని మొదటి జన్మలోలాగ నీవు ఆ సంఘటనను చూడలేవు. బైబిలులోని ప్రసిద్ధిచెందిన ఒక వచనము దీనికి సంబంధించినది - యోహాను 3 :16, " దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయకుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను." ఈ రెండవ జన్మకు - లేక ఆ రాజ్యములో ఆత్మచేత నిత్యజీవము పొందుట అనేదానికి దేవుని కుమారుడైన యేసునందు విశ్వాసముంచుట అని అర్థము. ఆయనయందు నమ్మకముంచుట అనగా అర్థమేమిటి? మొదటిదిగా దాని అర్థము దేవుని ఏకైక కుమారునిగా యేసునందు

మరియు ఆయన చేసినదానియందు నమ్మికయుంచడము - యేసు మానవులందరికొరకు చనిపోవుటకు వచ్చెను. 14వ వచనములో యేసు "... ప్రతివాడును నశింపక ఆయన ద్వారా నిత్యజీవము పొందునట్లు మనుష్యకుమారుడు ఎత్తబడవలెను. " అని చెప్పుచున్నాడు. " ఎత్తబడుట " అనేది యేసు తన స్వంత శరీరమందు మనుష్యులకు బదులుగా వారి పాపములకొరకు క్రయధనము చెల్లించుచూ మరణించే కార్యమునకు ఒక చిన్న పదము. యేసు వారికొరకు దీనిని చేసెనని నమ్మేవారికి నిత్యజీవము ఇవ్వబడుతుంది మరియు తిరిగి జన్మించినట్లు చెప్పబడుతారు. సంక్షిప్తముగా, హిందూత్వము, తిరిగి జన్మించుట అనేది పునర్జన్మ ద్వారా ఆత్మకు విరామములేకుండా ఒక దేహమును విడిచి మరియొక దేహములోనికి ప్రవేశించుటకు కొనసాగించే విధానమని బోధించుచున్నది. అది సృష్టములన్నిటికి జరుగుతుంది. ఆయనయందు నమ్మికయుంచేవారికి ఒక్కసారే అది జరుగుతుందని క్రీస్తు బోధించుచున్నాడు.

వైయట్ రాబర్ట్సన్.